క్లుప్తంగా

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పెద్దవూర : సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిని శనివారం పెద్దవూర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరి, ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, కిరణ్‌కుమార్, బచ్చు మనోహర్, పోలా సైదులు, చిన్ని బ్రహ్మారావు, దాస శంకర్, వెంకన్న, గిరి, నవీన్ పాల్గొన్నారు.

సరిపడా బస్సులు నడపాలి

డిండి : ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే విద్యార్థుల సంఖ్యనుగుణంగా ఆర్టీసీ బస్సులు నడపాలని ఏబీవీపీ డిండి పట్టణ కార్యదర్శి గొర్రె కార్తీక్ శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాదేశాల మేరకు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభించినప్పటి నుంచి విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు సరిపడా బస్సులు నడపాలన్నారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సన్ని బాబు, ప్రవీణ్ తదితరులున్నారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

చింతపల్లి : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలకు సంధించి సేకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆర్డీఓ శ్రీరాములు సూచించారు. గ్రామాల్లో సేకరించిన దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. తప్పులకు ఆస్కారం లేకుండా చేపట్టాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శంషొద్దీన్ ఉన్నారు.


జాతీయ సమైక్యత శిబిరానికి మహేశ్ ఎంపిక



మహేశ్‌ను అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు

మిర్యాలగూడ అర్బన్ : హైదరాబాద్‌లోని మల్కాజిగిరిలోని ఎంఎల్‌ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేడ్చేల్‌లో నిర్వహించే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపునకు పట్టణంలోని కేఎన్‌ఎం ప్రభుత్వ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి బి.మహేశ్ ఎంపికయ్యారు. శనివారం కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య ఆ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అకాడమి కోఆర్డినేటర్ వెంకటర మణ, రాంరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్ ఎస్.కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి ఉన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

దేవరకొండ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను శనివారం దేవరకొండలో ఎంఈఓ మాతృనాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు గంగాధర్, రూన్సీరాణి, టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, వినోద్, రేణికుంట్ల రాజశేఖర్, శ్రీనివాస్, రమేశ్, సైదులు, నర్సింహ, శ్రీకాంత్, శేఖర్, స్వామినాయక్, రాందాస్, శశికుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్..

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు జెడ్పీ హెచ్‌ఎస్‌లో శనివారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను మండల విద్యాధికారి తరి రాము, నోడల్ అధికారి నోముల యాదగిరిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షకార్యదర్శులు అన్నపురెడ్డి, నాంపల్లి శ్రవణ్‌కుమార్, పలువురు సంఘ నాయకులు, పీఆర్‌టీయూ సభ్యులు పాల్గొన్నారు.

'జనమైత్రి' ఆధ్వర్యంలో విద్యార్థికి సన్మానం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని ఎస్‌ఆర్‌డిజి స్కూల్‌కు చెందిన మయేరా ఖుల్సూమ్ ఇటీవల మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన నిర్వహించిన 67వ జాతీయ స్కూల్ స్థాయి క్రీడల్లో తైక్వాండో అండర్ 14 విభాగంలో కాంస్యం పతకం సాధించాడు. శనివారం విద్యార్థిని జనమైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. క్రీడల్లో రాణించే వారికి జనమైత్రి ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రషీద్, సాయి, షాహీర్, హరి, యాదగిరి రెడ్డి, నందిని పాల్గొన్నారు.

ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



హాలియా : తిమ్మాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



త్రిపురారం : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ పాండమ్మ, అధికారులు

హాలియా : సంక్షేమ పథకాలను వంద రోజుల్లో కచ్చితంగా అమలు చేస్తామని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజారమేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, తిమ్మాపురం సర్పంచ్ వెంకటమ్మసోమిరెడ్డి, ఉప సర్పంచ్ అనిత రమేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం అమరేందర్‌రెడ్డి, లింగారెడ్డి, విఘ్నేష్, శ్రీను, రవి, లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

గుర్రంపోడు : అర్హులైన పేదలకు అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాల్వాయి, వట్టికోడు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రవికుమార్, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, సర్పంచ్ నిర్మలా మణిపాల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సర్వయ్య తధితరులు పాల్గొన్నారు.

నిడమనూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. శనివారం మండలంలోని మార్లగడ్డ తండాలో మాత్రమే నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, రాధాకృష్ణ, సర్పంచ్ పాతులోతు విజయ, ఎంపీటీసీ లక్ష్మివెంకటరెడ్డి, సత్యం, శివమారయ్య, ఆర్ఐ శ్రీ, శ్రీరాములయ్య, పంచాయతీ కార్యదర్శులు తధితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం శనివారం ముగిసింది. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 12,640 అభయ హస్తం దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ కూన్‌రెడ్డి విజయకుమారి తెలిపారు. ఇవి గాక కొత్తగా రేషన్ కార్డుల కోసం 1822 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం ప్రతీ హామీ అమలు చేస్తుంది

త్రిపురారం : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ అన్నారు. శనివారం మండలంలోని కుంకుడు చెట్టు తండా, రాజేంద్రనగర్, బృందావన పురం, కామరెడ్డి గూడెంలో చివరి రోజూ ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను అధికారులతో కలిసి స్వీకరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, సర్పంచ్ రమేష్ రెడ్డి, ఎంపీటీసీ మండడి కవిత, రమణా రెడ్డి, మహేందర్ రెడ్డి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లిలో 17,748 దరఖాస్తులు

పెద్దఅడిశర్లపల్లి : డిసెంబర్ 28 నుండి ప్రాంభమై శనివారంతో ముగిసిన ప్రజాపాలన కార్యక్రమంలో పెద్దఅడిశర్లపల్లి ఉమ్మడి మండలంలో 17748 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ అజ్మీరా దేవికా తెలిపారు. వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును ఎలాంటి తప్పిదం జరుగకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీఓ మోహన్‌రెడ్డి, ఏపీఓ శ్రీనివాస్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురారంలో 11822 దరఖాస్తులు

త్రిపురారం : మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో అధికారులు నిర్వహించిన ప్రాజాపాలన కార్యక్రమంలో 11822 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజా పాలన నిర్వహించిన ఎనిమిది రోజులలో 11822 అభయహస్తం, ఇతర దరఖాస్తులు 1738 వచ్చినట్లు అధికారులు శనివారం ప్రకటించారు. లచ్చతండా -149, లోక్యాం తండా -160, మర్రిగూడెం- 215, నీలాయి గూడెం- 688, పలుగు తండా- 258, పెద్ద దేవుల పల్లి 1370, రాగడప 261, రాజేంద్ర నగర్- 165, అల్వాల పాడు -111, అంజన పల్లి-520, జి అన్నారం-245, బాబుసాయి పేట-470, బడాయి గడ్డ-240, బెజ్జికల్-374, బోర్రాయిపాలెం-245, బృందావన పురం-23, చెన్నాయి పాలెం-208, డోంక తండా-240, దుగ్గెపల్లి-540, కంపాల పల్లి-221, కంపాసాగర్-431, కాపువారం గూడెం-149, కొణతాల పల్లి-205, రూప్ల తండా-140, సత్యంపాడు తండా-159, సత్య నారాయణ పురం-314, వస్త్రాం తండా-170, అప్పలమ్మ గూడెం-383, త్రిపురారం-1807, మాటూర్ -508, కాపువారం గూడెం-372 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

ముగిసిన గ్రామ సభలు

కొండమల్లేపల్లి : డిసెంబర్ 28న ప్రారంభమైన ప్రజా పాలన గ్రామ సభలు శనివారంతో ముగిశాయి. మండలంలోని 26 గ్రామపంచాయతీలలో ప్రజాపాలన గ్రామ సభల ద్వారా అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. మండల వ్యాప్తంగా మొత్తంగా 11,486 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ బాలరాజురెడ్డి తెలిపారు.

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ శనివారం ముగిసింది. 48 వార్డులకు గాను 16 మంది సూపర్‌వైజర్లను ఏర్పాటు చేయడంతో పాటు మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్‌పీలు, అంగన్‌వాడీ టీచర్లతో కలిసి ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ పర్యవేక్షణలో అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆయా వార్డులకు గాను 36 వేల దరఖాస్తులు అందించగా చివరి రోజు ముగింపు నాటికి 30, 885 మంది దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ విలేకరులకు తెలిపారు. లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులన్నింటిని డేటా ఎంట్రీలో నమోదు చేయనున్నట్లు తెలిపారు.

తిరుమలగిరిలో 14,378 దరఖాస్తులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన శనివారంతో ముగిసింది. గత నెల 28 నుంచి ఈనెల 6వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజాపాలనలో భాగంగా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి గ్రామస్తుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తిరుమలగిరి మండలంలోని 34 గ్రామపంచాయతీలకు గాను 14,378 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. దీనికి తోడు నూతన రేషన్ కార్డులు, ఇతర సమస్యల పరిష్కారానికి గాను 3240 మంది దరఖాస్తులు చేసుకున్నారు.

డిండిలో 15,889 దరఖాస్తుల స్వీకరణ

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎర్రారం గ్రామంలో వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ ఎస్.తిరుపతయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ డ్యానియల్ పరిశీలించారు. మండలంలో మొత్తం 15,889 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ తెలిపారు.

చింతపల్లి : మండల పరిధిలోని పికె.మల్లేపల్లి బోటి మీది తండా, బోత్యతండాలలో శుక్రవారం గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శంషొద్దీన్ మాట్లాడుతూ మండలంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు రోజుల పాటు ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. నేటితో దరఖాస్తుల స్వీకరణ ముగిసినట్లు తె లిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅడిశర్లపల్లి : ఘనపురం ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు



చింతపల్లి : పీకే మల్లేపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ శంషొద్దీన్



డిండి : ఎర్రారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు



నిడమనూరు : ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జెడ్పీటీసీ రామేశ్వరి, ఎంపీడీఓ

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

అడవిదేవులపల్లి : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులు 2023 నవంబరు 1వ తేదీ వరకు పట్టా పొంది మూడేళ్లు పూర్తయిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ సురేశ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఓటరుగా నమోదైన వారు నూతనంగా నమోదు కావాల్సిన వారందరూ ఫారం 18ద్వారా దరఖాస్తును సమర్పించాలని కోరారు. పట్టభద్రులు ప్రోవిజనల్ సర్టిఫికేట్ జిరాక్స్ పత్రాలను జత చేయాలని, స్వయంగా వచ్చి సంబంధిత కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ అర్జీలకు చివరి తేది 2023 ఫిబ్రవరి 2న ముగుస్తుందని తెలిపారు.

ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే బీఎల్‌ఆర్



ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మిర్యాలగూడ : నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం ఆయన ఉదయం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలవడానికి సుమారు 2వేల మంది ప్రజలు ఎమ్మెల్యే కలవడానికి వచ్చారని ఆ పార్టీ శ్రేణులు తెలిపాయి. ఈ కార్యక్ర మంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

డిండి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మాధవరం సునీతా జనార్దన్‌రావు అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ డ్యానియల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల మండలాధికారులు తమ నివేదికలను తీసుకొని సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలి



మొబైల్ ఏటీఎంలో డబ్బులు డ్రా చేస్తున్న జెడ్పీటీసీ

నిడమనూరు : ప్రజలు ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలని ఎన్‌డీసీసీబీ నిడమనూరు బ్రాంచ్ సహాయ మేనేజర్ పల్లవి అన్నారు. మండలంలోని మార్లగడ్డలో శనివారం డిపాజిట్ల సేకరణ మహోత్సవంలో భాగంగా బ్యాంక్ సేవలు, ఆర్థిక అక్షరాస్యతపై ఖాతాదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీసీసీబీ ఖాతాదారులుగా చేరి, డబ్బులు డిపాజిట్, బంగారు ఆభరణాల తాకట్టు, వాటిపై రూ. 20లక్షల వరకు రుణసదుపాయం ఉందని తెలిపారు. జనవరి ఒకటి నుంచి ఫిబ్రవరి 29 వరకు డిపాజిట్ల సేకరణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధనసమృద్ధి డిపాజిట్ చేస్తే 333 రోజులకు 7.75 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్లకు 8.25శాతం వడ్డీ, ధనవర్షలో డిపాజిట్ చేస్తే 111రోజుల కాలపరిమితికి 6.50శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్స్‌కు 7శాతం వడ్డీ చెల్లిస్తుందని తెలిపారు. పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై బీమా పథకాలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, అంకతి సత్యం, శివమారయ్య, శ్రీరాములయ్య, ఎఫ్‌ఎల్‌సీ కన్వీనర్ శ్రీకాంత్, సతీష్, రాము, సాయి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

చింతపల్లి : జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి వల్లపు బ్రహ్మ ఎంపిక కావడంపై శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ భానునాయక్, సిబ్బంది సన్మానించారు. ఈనెల 8నుంచి 11వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డిలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.



విద్యార్థిని సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

చిట్టిపోలు యాదగిరికి గుత్తా పరామర్శ



హాలియా : యాదగిరిని పరామర్శిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా : ప్రముఖ పారిశ్రామికవేత్త, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శనివారం హాలియా పట్టణంలో బాధిత నివాసానికి వెళ్లి యాదగిరితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాములమ్మ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో పెద్దవూర ఎంపీపీ, జెడ్పీటీసీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, పెద్దవూర సర్పంచ్ లింగయ్య యాదవ్, హాలియా పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, హజారిగూడెం ఉపసర్పంచ్ జలీల్, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు ఆంజాద్‌ఖాన్, శ్రీను పాల్గొన్నారు.

బీసీ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

మిర్యాలగూడ టౌన్ : త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాగుల సైదులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12అసెంబ్లీ స్థానాలు ఉండగా ఒక్కటి కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించలేదన్నారు.

'చలో పార్లమెంట్' పోస్టర్ ఆవిష్కరణ



చింతపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

హాలియా : ఈనెల 12న ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే 'చలో పార్లమెంట్' ముట్టడి కార్యక్రమమాన్ని విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీశ్, కోరే రమేశ్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ×చలో పార్లమెంట్≅ ముట్టడి కార్యక్రమ పోస్టర్లను విద్యార్థులతో కలిసి వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అనుముల మండల అధ్యక్షుడు దోసపాడు నవీన్, నాయకులు ఆలేటి చందు, శ్రీధర్, సాయి, వంశీ, జగన్, దయ, శ్రావణ్, ఇమ్రాన్, సురేష్, ఆంజనేయులు, రాజు తదితరులు ఉన్నారు.

చింతపల్లి : ఈనెల 12ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చలో పార్లమెంట్'ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇందుకు సంబంధించి కరపత్రాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి బుడిగ వెంకటేశ్, మండల కార్యదర్శి శివ, శ్రీధర్, శైలజ, అఖిల, దీపిక, ఆంజనేయులు, సురేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



పెద్దవూర : బాధితురాలికి ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామానికి మహ్మద్ జావీద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి తీవ్ర గాయమై ఆపరేషన్ చేయించుకొని నడవలేని స్థితిలో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నాడు. బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం ఇబ్రహీంపేటలో బాధిడుడు మహ్మద్ జావీద్‌ను పరామర్శించారు. జావేద్‌కు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, చింతపల్లి సర్పంచ్ ప్రభావతిసంజీవరెడ్డి, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు ఆంజాద్‌ఖాన్, గడ్డం సజ్జన్, అబ్దుల్ కరీం, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండలంలోని సంగారం గ్రామానికి చెందిన ఈసం రాములమ్మ కాలు విరిగి లేవలేని పరిస్థితిలో ఉండటాన్ని తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి శనివారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, గణేష్, శ్రీను, సజ్జన్, కరీం, లింగస్వామి, కోటేష్, కొండల్, శివానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరిదాస్‌కు నివాళి



దేవరకొండ : హరిదాస్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

దేవరకొండ : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం దేవరకొండలో ఎల్.ఎస్.హరిదాస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ బస్టాండు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కంబాలపల్లి వెంకటయ్య, చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, అందుగుల వెంకటయ్య, గుద్దేటి సైదులు, నేతాల అంజయ్య, నాగయ్య, ఏసయ్య, రఘురాములు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : జై భీమ్ నినాదం సృష్టికర్త ఐఎస్ హరిదాస్ జయంతిని శనివారం ఆలిండియా సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద ఐఎస్ హరిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బుర్రి వెంకన్న నాయకులు శ్రీను, పెరిక విజయ్‌కుమార్, రాములు, అందుగుల పరమేశ్, ఎల్లస్వామి, యాకోబ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మానవత్వం చాటుకోవాలి



హాలియా : అనాథలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ సభ్యులు

హాలియా : పట్టణంలోని పలు దేవాలయాలు, బస్టాండ్ వద్ద బిచ్చం అడుకునే మతిస్థిమితం లేని యాచకులపై ప్రతి ఒక్కరూ మానవత్వంచాటి సాటి మనుషులకు సాయం అందించాలని ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మంద నరేందర్‌రెడ్డి అన్నారు. ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని మతిస్థిమితం లేని యాచకులు, అనాథలకు ఆయన దుప్పట్లు పంపిణీ చేసి మాట్లాడారు. చలికాలంలో వారు పడే బాధలను అర్థం చేసుకొని అనాథలకు ఆసరగా ఉండేందుకు దుప్పట్లకు ఆసరాగా పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆధ్వర్యంలో భవిష్యత్‌లో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజేష్, నరేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

చెరువులో నీరు నిల్వ ఉండేలా చూడాలి

మిర్యాలగూడ : పట్టణంలోని పందిర్లపల్లి చెరువులో నీరు ఎప్పుడూ నిల్వ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆయన సీపీఐ నాయకులతో కలిసి ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. చెరువు కింద ఉన్న రైతులు రబీ కోసం వరినారు పోసుకున్నారని, చెరువులో నీరు లేనందునా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సాగుకు అనుమతి ఇవ్వకూడదన్నారు. టీడీపీ హయాంలో వర్షాలు లేక చెరువులు పూర్తి స్థాయిలో ఎండిపోయాయని, దాంతో బోర్లలో సైతం నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ సయిద్, దీరావత్ లింగానాయక్, కాటం కరుణాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

మిర్యాలగూడ అర్బన్ : అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతం రెడ్డి అన్నారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభయహస్తం పేరిట అమలు చేయనున్న సంక్షేమ పథకాలు వెంటనే అర్హులైన పేదలకు అందించాలన్నారు. తెల్లరేషన్ కార్డులు, మహాలక్ష్మి పథకం కింద రూ.2500 ఆర్థిక సాయం, రూ.500 గ్యాస్, ఇల్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5లక్షలు, విద్యుత్ వినియోగదారులకు రెండు యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు చాలామంది ఇంకా దరఖాస్తు చేసుకునే విధంగా దరఖాస్తు స్వీకరణ గడువును పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాదూరి శశిధర్‌రెడ్డి, గంటోజు వీరాచారి, పగిడోజు రామ్మూర్తి, రామచంద్రు, రామారావు, శివరాజు ఉన్నారు.